ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీకాకుళం
జిల్లా వార్తలు
శనివారం 5 జూలై 2025



మరో 82 మంది పోలీసుల బదిలీ

శ్రీకాకుళం క్రైం, జూలై 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రాజకీయ సిఫారసులకు తావులేకుండా పోలీసుల బదిలీల ప్రక్రియ చేపడుతున్నామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఇటీవల 220 మంది పోలీసులకు బదిలీ కాగా, శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మరో 82మందికి బదిలీ ప్రక్రియ నిర్వహించారు. ఏడుగురు ఏఎస్‌ఐలు, 15 మంది హెచ్‌సీలు, 60 మంది పీసీలను ఇతర స్టేషన్లకు బదిలీ చేశారు. సచివాలయ మహిళా పోలీసులు 850 మంది ఉండగా, మూడురోజులుగా జడ్పీ కార్యాలయంలో 650 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీ జాబితా తయారుచేశామ'ని ఎస్పీ తెలిపారు.

సేవ లేదు.. వ్యాపారమే!



● రణస్థలం మండలంలో రెండు సహకార సంఘాలు ఉన్నాయి. పైడిభీమవరంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రణస్థలంలో రైతు సేవా సహకార సంఘం ఉండగా, వీటిలో కేవలం 600 మంది రైతులు రుణాలు పొందుతున్నారు. ఇక్కడ నిబంధనల మేరకు తక్కువ రుణాలు పొందుతుండడంతో వాణిజ్య బ్యాంకులపై ఆధారపడక తప్పడం లేదు. క్షేత్రస్థాయిలో మండలంలో వేలాది మంది రైతులు ఉన్నా, సహకార సంఘాల్లో సభ్యత్వం తీసుకునేందుకు చాలామంది ఆసక్తి చూపడం లేదని అర్థమవుతోంది.

- జిల్లాలో నీరుగారిన 'సహకార'ం
- రైతులకు అరకొరగానే ప్రయోజనం
- నేడు ప్రపంచ సహకార దినోత్సవం

రణస్థలం, జూలై 4(ఆంధ్రజ్యోతి):

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్), రైతుసేవా సహకార సంఘాల ద్వారా అన్నదాతలకు పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదు. ఒకప్పుడు ఈ సంఘాలు రైతుల సేవలో తరించేవి. ఆర్థిక భరోసా కల్పించేవి. రైతులకు అవసరమైన అన్నిరకాల విత్తనాలు, ఎరువులు రాయితీపై అందేంచేవి. ఎటువంటి రుసుం లేకుండానే సాగు కోసం తక్కువ వడ్డీతో పంట రుణాలు మంజూరు చేసేవి. పంట ఉత్పత్తులు విక్రయించిన తర్వాత రైతులు రుణాలు తీర్చేవారు. సంఘాల్లో సభ్యత్వ రుసుం కింద రూ.10 చెల్లిస్తే.. ప్రాంతీయ వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంట రుణాలు అందించేవారు. కానీ ప్రస్తుతం సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం కారణంగా సేవా దృక్పథం తగ్గి.. వ్యాపార కోణం పెరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రుణాలు సక్రమంగా అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రాయితీలు కూడా వర్తించడం లేదని ఆవేదన చెందుతున్నారు. అరకొరగానే సేవలు అందుతున్నాయని వాపోతున్నారు. సభ్యత రుసుం కూడా ఏకంగా రూ.300 పెరిగిందని పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుతం పీఏసీఎస్‌ల్లో రైతుల సభ్యత్వం తగ్గిపోయింది.

ఇదీ పరిస్థితి..

జిల్లాలో సహకార సంఘాలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. 1904లో కోఆపరేటివ్ సొసైటీల చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం ఆధారంగానే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం జిల్లాలో 36 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో 1,10,203 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం పరపతి సంఘాల ద్వారా రూ.1427 కోట్లు రుణాలుగా అందించారు. మరో రూ.100కోట్లు వరకూ దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నారు. అయితే జిల్లాలో రైతులకు ఆశించిన స్థాయిలో ఈ రుణాలు సాంత్వన చేకూర్చడం లేదు.

జిల్లాలో సహకార సేవలు 1964 నుంచి ప్రారంభమయ్యాయి. దానినే 1995లో పునర్ వ్యవస్థీకరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ నడుస్తూ వచ్చింది. అయితే నిర్వహణ బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిదే. నాబార్డు రాష్ట్ర సహకార బ్యాంకులకు రుణాలు ఇస్తే.. అక్కడ నుంచి జిల్లా సహకార బ్యాంకులకు, అటు తరువాత ప్రాంతీయ కోపరేటివ్ బ్యాంకులకు రుణాలు సర్దుబాటు చేస్తారు. కానీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధుల సర్దుబాటు నిలిచిపోవడంతో సహకార వ్యవస్థ నిర్వీర్యమైందని చెప్పవచ్చు.

● డీసీసీబీ.. అంతే

అలాగే జిల్లాలో సహకార (మిగతా 8వ పేజీలో..)



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

అల్లూరి త్యాగం.. యువతకు మార్గదర్శకం

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ● ఘనంగా జయంతి

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 4(ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామరాజు త్యాగం, వీరత్వం, దేశభక్తి యువతకు మార్గదర్శకం కావాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అల్లూరి 126వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత అల్లూరి చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి పాత్ర గొప్పదని, ప్రజల్లో దేశభక్తి నింపి, బ్రిటీషులపై ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. అల్లూరి కార్యదీక్ష, పట్టుదల, పోరాట పటిమను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ సుధాకరరావు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

త్వరలోనే 'అన్నదాత సుఖీభవ'

- అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి పాలన
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కవిటి అగ్రహారం, మర్లపాడులో పర్యటన



కవిటి అగ్రహారంలో పర్యటిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

నందిగాం, జూలై 4(ఆంధ్రజ్యోతి): రైతులకు శుభవార్త. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనున్నామ'ని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నందిగాం మండలం కవిటిఅగ్రహారం, మర్లపాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 'వైసీపీ దుర్మార్గపు పాలనలో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయి. అన్నక్యాంటీన్లు మూతపడ్డాయి. రీసర్వే పేరిట రైతులకు సమస్యలు ఎదురయ్యాయి. వ్యవస్థలను బాగుచేస్తూ అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తున్నాం. ఇచ్చిన హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకున్నాం. పింఛన్ల పెంపుతోపాటు తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 68లక్షల మంది తల్లుల ఖాతాల్లో ఒకేరోజు రూ.8,700కోట్లు జమ చేశాం. ఇంకా పెండింగ్ ఉన్న విద్యార్థుల తల్లులకూ నగదు అందజేస్తాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల్లో కేంద్ర సాయంతో కలిపి రైతుల ఖాతాల్లో రూ.20 వేలు చొప్పున జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తాం. ఆటోడ్రైవర్లకు కూడా ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంగా ఉంది. వైసీపీ పాలనలో వివిధ కారణాలతో రద్దయిన మూడున్నర లక్షల పింఛన్లను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నామ'ని తెలిపారు. కార్యక్రమంలో పి.అజయ్‌కుమార్, ఎల్.ఎల్.నాయుడు, పి.చంద్రశేఖర్, ఎం.బాలకృష్ణ, ఎస్.జానకిరాం, ఎం.పద్మావతి, బి.శివకృష్ణ, బారికి, మదన్‌గౌడ్, కె.హరిబాబు, ఎం.శేషగిరి, డి.శ్రీనివాసరావు, ఆర్.సన్యాసిరావు, పి.నర్సింహమూర్తి, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమష్టిగా పీ-4 లక్ష్యసాధనకు కృషి

- జిల్లాలో 75,566 బంగారు కుటుంబాల గుర్తింపు
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేలతో అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, శ్రీకాకుళం, నరసన్నపేట ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుతో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడి కార్యక్రమం వివరాలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. 'జిల్లాలో 75,566 బంగారు కుటుంబాలను గుర్తించాం. ఇప్పటివరకు 181 కుటుంబాలను దత్తత తీసుకున్నాం. ఇంకా 75,385 కుటుంబాలు దత్తత కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ నెల 15వ తేదీలోగా 59,124 కుటుంబాల దత్తత లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు ముమ్మరం చేశాం. పాతపట్నం నియోజకవర్గంలో అత్యధికంగా 11,572 కుటుంబాలను గుర్తించాం. ఎచ్చెర్లలో 11,024, శ్రీకాకుళంలో 10,324 కుటుంబాలు ఉన్నాయి. దత్తత విషయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం 107 కుటుంబాలతో ముందంజలో ఉంది. కార్యక్రమం పర్యవేక్షణ కోసం 37 మంది మార్గదర్శకులను (మిగతా 6వ పేజీలో..)

వీడిన జంట హత్యల మిస్టరీ

- సోంపేట, మందసలో హత్యకేసులు ఛేదించిన పోలీసులు
- వివాహేతర సంబంధమే కారణమని నిర్ధారణ
- సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకటఅప్పారావు, పోలీసుల అదుపులో నిందితుడు

పలాస, జూలై 4(ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధం రెండు హత్యలకు దారి తీసింది. సోంపేట, మందస మండలాల్లో మే, జూన్ నెలల్లో జరిగిన రెండు హత్యలు ఒకే వ్యక్తి చేసినట్లు కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మే 17న సోంపేట మండలం పాలవలస గ్రామ జీడితోటలో గోకర్ల ఈశ్వరరావు, జూన్ 15న మందస మండలం పితాళి గ్రామ జీడితోటల్లో గోకర్ల రాజేశ్వరి హత్యకు గురయ్యారు. నెల రోజుల వ్యవధిలో రెండు హత్యలు జరగడం స్థానికంగా సంచలనం రేకెత్తించింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేశారు. పలాస మండలం మహదేవపురానికి చెందిన మడియా రామారావు ఈ రెండు హత్యలూ చేసినట్టు నిర్ధారించారు. ఆయనను అరెస్టు చేసి.. జంట హత్యల మిస్టరీని ఛేదించారు.

● రాజేశ్వరి పాలవలసలో నివాసం ఉంటున్నారు. ఆమె భర్త చంద్రశేఖర్ ఉపాధి కోసం సౌదీ దేశం వెళ్లిపోయారు. ఈ క్రమంలో బంధువైన మడియా రామారావుతో రాజేశ్వరికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయాన్ని రాజేశ్వరి ఎదురింట్లో ఉన్న గోకర్ల ఈశ్వరరావు గుర్తించారు. ఈశ్వరరావు కూడా ఆమెను లొంగదీసుకునే ప్రయత్నం చేశాడు. విషయం తెలుసుకున్న రామారావు ఈశ్వరరావుపై కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని ప్రయత్నించాడు. పాలవలస గ్రామ దేవత సంబరాల సమయంలో మే 17న ఈశ్వరరావును సమీప జీడితోటల్లోకి తీసుకువెళ్లి మద్యం తాగించి హతమార్చాడు. తరువాత ఏమీ తెలియనట్లు ఇంటికి వెళ్లిపోయాడు. అనంతరం రాజేశ్వరికి ఈ విషయాన్ని చెప్పాడు. ఈక్రమంలో రాజేశ్వరి, రామారావుల మధ్య కొనసాగుతున్న బంధం బెడిసికొట్టింది. రామారావును వదిలించుకునేందుకు రాజేశ్వరి ఆయన్ను (మిగతా 8వ పేజీలో..)



మెళియాపుట్టి : గడ్డి ఏరి నారుమడి సిద్ధం చేస్తున్న రైతు

అదునులో... పదును లేదు!

● వరినారు పోతలకు రైతుల ఇబ్బందులు

మెళియాపుట్టి, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్ వేళ.. వరినారు పోతలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి. మే నెల చివరి వారంలోనే కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షం కురవడంతో వరినారు మళ్లు సిద్ధం చేయని పరిస్థితి కనిపిస్తోంది. మెళియాపుట్టి, టెక్కలి, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండలాల్లో పదును లేక విత్తనాలు వేసేందుకు రైతులు భయపడుతున్నారు. ప్రస్తుతం చాలాచోట్ల దుక్కి దున్నక పొలాల్లో గడ్డి కనిపిస్తోంది. కొంతమంది రైతులు దుక్కికి పదును లేక.. పారతో గడ్డిని తొలగించి వరి విత్తనాలు వేస్తున్నారు. చాలా మంది ఎదలు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో ఈ ఏడాది 4.47.382 ఎకరాల్లో వరిసాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. 60శాతం వరకు ఎదలు వేయడానికి పొలాలు సిద్ధం చేశారు. కానీ అదును వేళ.. వర్షాలు లేక కొంత మంది ఎదలు వేయటానికి ముందుకు రావడం లేదు. మరోవైపు పొలాలు బురదమయం కావడంతో దుక్కి దున్ని విత్తనాలు వేసేందుకు కూడా వీల్లేకపోతోందని వాపోతున్నారు. జూన్ నెలాఖరులో విత్తనాలు వేస్తే.. ఆగస్టులో వర్షాలు విస్తారంగా కురిస్తే వరినాట్లు వేయడానికి అనుకూలంగా ఉంటుంది. కానీ, ప్రస్తుత పరిస్థితి చూస్తే ఉబాలు ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోందని రైతులు వాపోతున్నారు.

టైరు పేలి.. అదుపు తప్పి

- పాఠశాలకు వెళ్తూ.. ఆటో బోల్తా
- ఆరుగురు విద్యార్థులకు గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం



కాలువలోకి దూసుకెళ్లిన ఆటో..



తీవ్రంగా గాయపడిన శ్యామ్‌చరణ్

నరసన్నపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థులతో పాఠశాలకు వెళ్తున్న ఓ ఆటో టైరు పేలింది. అదుపు తప్పి రోడ్డుపక్కన పిల్ల కాలువ వైపు దూసుకెళ్లి ఆటో బోల్తాపడింది. ఈ ఘటనలో ఆరుగురి విద్యార్థులకు గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనకు సంబంధించి నరసన్నపేట పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోలాకి మండలం పిరువాడ నుంచి 12 మంది విద్యార్థులు ఈదులవలస ఆదర్శ పాఠశాలకు శుక్రవారం ఉదయం ఆటోలో వెళ్తున్నారు. దేశవానిపేట శివారులో ఒక దాబా వద్ద ఆటో ముందుభాగం టైరు పేలింది. దీంతో ఆటో అదుపు తప్పి.. రోడ్డు పక్కనే ఉన్న పిల్ల కాలువలో బోల్తా పడింది. విద్యార్థులు (మిగతా 8వ పేజీలో..)

ప్రిన్సిపాల్ పరామర్శ..

పోలాకి: శ్రీకాకుళం, నరసన్నపేట ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఈదులవలస ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ పరామర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. డీఈవో తిరుమల చైతన్య, విద్యా కమిటీ ఛైర్మన్ దండుపాటి ఎర్రయ్య, ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బంది కూడా విద్యార్థులను పరామర్శించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి ఈ ఘటనపై ఆరా తీశారు.



నరసన్నపేట ఆసుపత్రిలో విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు



విద్యార్థులను పరామర్శిస్తున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, సిబ్బంది


నరసన్నపేట: తోపుడు బళ్ల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి


ఎచ్చెర్ల: అల్లినగరంలో ఏడాది పాలనపై అవగాహన కల్పిస్తున్న విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు


గార: కె.మత్స్యలేశంలో అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

ఉత్సాహంగా 'తొలిఅడుగు'


బూర్జ: అప్పలపేటలో ఇంటింటికి వెళ్లి పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విశిష్టతను వివరించారు. అమలు చేసిన హామీల గురించి తెలియజెప్పారు. భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు.

-ఆంధ్రజ్యోతి బృందం

గుర్తు తెలియని వ్యక్తి మృతి

శ్రీకాకుళం క్రైం, జూలై 4(ఆంధ్రజ్యోతి): నగరంలోని దమ్మలవీధిలోని వాటర్ ట్యాంక్ వెనుక నాగావళి నది ఇసుక తిన్నెలపై శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. దమ్మలవీధి సచివాలయ వీఆర్వో ఫిర్యాదు మేరకు శ్రీకాకుళం వన్‌టౌన్ ఎస్‌ఐ హరికృష్ణ కేసు నమోదు చేసి వివరాలు తెలిపారు. మృతదేహంపై ఉన్న చర్మం కుళ్లిపోయి గుర్తు పట్టలేనంతగా తయారైందని, జేబులో కళ్లద్దాలు, ఎడమ కాలికి నీలం రంగు బెల్ట్ చెప్పు ధరించి ఉన్నట్టు తెలిపారు.

సింగుపురంలో...

శ్రీకాకుళం రూరల్, జూలై 4(ఆంధ్రజ్యోతి): సింగుపురంలో వైన్ షాపు ఎదురుగా ఉన్న మైదానంలో శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్టు రూరల్ ఎస్‌ఐ కె.రాము తెలిపారు. ఆ గ్రామ వీఆర్వో ఇచ్చిన సమాచారం మేరకు ఎస్‌ఐ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సుమారు 35 ఏళ్ల వయసు గల ఆ వ్యక్తి కొద్ది రోజులుగా సమీప గ్రామాల్లో తిరుగుతూ కనిపించినట్టు స్థానికుల ద్వారా తెలిసిందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గంజాయితో వ్యక్తి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ చిన్నంనాయుడు

ఇచ్ఛాపురం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని చెన్నైకి తరలిస్తుండగా ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ మీసాల చిన్నంనాయుడు ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం లుహనియా గ్రామానికి చెందిన ఖిరా సింధునాయక్ అదే గ్రామానికి చెందిన ఒజ్జు నాయక్ వద్దకు వెళ్లి గంజాయి వ్యాపారం చేస్తానని అమ్మేవారు, కొనువారు పేర్లు చెప్పాలని కోరారు. దీంతో తప్తపాణి ప్రాంతంలో గంజాయిని అమ్మే శరత్ అనే వ్యక్తి దగ్గరకు ఖిరా సింధు నాయక్‌ను తీసుకుని వెళ్లి పరిచయం చేశాడు. గంజాయిని కొనేవారు వివరాలు కూడా తెలుసుకుని, అతడి వద్ద 2.150 కిలోల గంజాయిని కొనుగోలు చేశాడు. తమిళనాడు రాష్ట్రం చెన్నైకి చెందిన గుర్తితెలియని వ్యక్తి ఫోన్ నెంబరు ఇచ్చాడు. దీంతో గంజాయిని తీసుకొని ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. సమాచారం అందుకున్న ముకుందరావు రైల్వే స్టేషన్‌కు తనిఖీలు చేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఖిరా సింధు నాయక్ వద్దకు వెళ్లి అతడి బ్యాగ్ తనిఖీ చేయగా.. గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో అతడిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ఆమదాలవలస, జూలై 4 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వేస్టేషన్‌కు సమీపంలో శుక్రవారం రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్టు జీఆర్‌పీ ఎస్‌ఐ మధుసూదనరావు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉండి. ఎరుపు రంగు బనియన్, నలుపు రంగు షార్ట్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కి తరలించినట్టు తెలిపారు. వివరాలు తెలిసినవారు 9493474582 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నరసన్నపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని... చోరీలకు పాల్పడుతున్న జలుమూరు మండలం యాళ్లపేటకు చెందిన మడ్డు మాధవరావును పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ ఎం. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు... జలుమూరు మండలం రాణ, రామకృష్ణాపురంలో ఇటీవల దొంగతనాలకు పాల్పడిన మాధవరావు బంగారు ఆభరణాలు పట్టుకొని నరసన్నపేటలో విక్రయించేందుకు వెళుతూ తిలారు ఆర్‌ఎస్ వద్ద పోలీసులను చూసి భయపడి పోలీసులను చూసి పరుగెత్తాడు. దీంతో పోలీసులు అతన్ని పట్టుకొని రెండు పాలిథిన్ కవర్లలో ఆరున్నర తులాల బంగారు ఆభరణాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ మేరకు మాధవరావును విచారించగా రాణ, రామకృష్ణాపురం గ్రామాల్లో చోరీకిపాల్పడింది తానే అని ఒప్పుకున్నట్లు సీఐ శ్రీనివాసరావు చెప్పారు. ఈ కేసును ఎస్‌ఐ అశోక్‌బాబు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

సరుబుజ్జిలి, జూలై 4(ఆంధ్రజ్యోతి): కొత్తకోట గ్రామంలోని నెమలిపురం చలపతిరావు కల్లంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా ఎస్‌ఐ బి.హైమావతి శుక్రవారం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,250 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

కుక్కల దాడిలో 10 మేకలు మృతి

కోటబొమ్మాళి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): దుప్పిలపాడు గ్రామానికి చెందిన సబ్బి లక్ష్మణరావు, బిసింగి పొట్టోడులకు చెందిన మేకల మందపై గురువారం రాత్రి వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో 10 మేకలు మృతి చెందాయి. రాత్రి 12 గంటల సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా పాకలోకి దూరి దాడి చేశాయని తెలిపారు. మేకలను పెంచుకొని వాటి ఆధారంతోనే రెండు కుటుంబాల వారం బతుకుతున్నామని చెప్పారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

అనుమతి లేకుండా ఊరేగింపులు వద్దు

టెక్కలి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): టెక్కలి పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్‌ల నిర్వహణకు పోలీసుల ముందస్తు అనుమతులు తప్పనిసరి అని అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్) పి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీలు, మత సంస్థలు, కుల, విద్యార్థి, ప్రజా, ఉద్యోగ సంఘాలు వారం రోజులు ముందుగా ఆ ప్రాంత పరిధి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం తెలపాలని, తప్పనిసరిగా ముందస్తు అనుమతి ఉండాలన్నారు.

వాహనదారులకు పత్రాలు ఉండాల్సిందే

ఎల్.ఎన్.పేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సరైన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారి నుంచి అపరాధ రుసుం వసూలు చేస్తామని శక్తి టీం హెడ్‌కానిస్టేబుల్ సోమేశ్వరరావు తెలిపారు. లక్ష్మీనర్సుపేట జంక్షన్‌లో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లగేజీ వ్యాన్లు నడిపే వాహన చోదకులకు ధ్రువపత్రాలు తప్పనిసరని తెలిపారు.

స్వదేశీ మత్స్యకారులను ఆదుకుంటాం: మంత్రి అచ్చెన్న


మత్స్యకార మహిళలతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తీరం, చెరువుల్లో లభించిన మత్స్య సంపదను చేపల మార్కెట్‌లో నేరుగా అమ్ముకొని మత్స్యకారులు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు వీలుగా చర్యలు చేపట్టామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక చిన్నబజారులో రూ.49 లక్షలతో నిర్మించిన చేపల మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు. మత్స్యకార భరోసా కింద ఇప్పటికే మత్స్యకారులను ఆదుకున్నామని గుర్తుచేశారు. చేపలు నిల్వ ఉంచుకునేందుకు ఐస్‌బాక్సులు అందించాలని మత్స్యకార మహిళలు మంత్రిని కోరారు. చేపల మార్కెట్‌లో అమ్మకందారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి నుంచి ఆశీలు వసూలుచేసి ఆ మొత్తాన్ని ఇక్కడ పనిచేసే మత్స్యకారుల కోసం వినియోగించేలా చూడాలని సంబంధిత అధికారి ధర్మరాజు పాత్రోకు ఆదేశించారు. పక్కనే ఉన్న మార్కెట్ సముదాయాన్ని పరిశీలించారు. అందులో మొదటి మూడు మాంసం దుకాణాలకు కేటాయించాలని, మిగిలినవన్నీ లాటరీ ద్వారా కూరగాయల దుకాణాలకు అందజేయాలని ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌లకు ఆదేశించారు. పక్కనే అసంపూర్తిగా ఉన్న భవనాలను మండల పరిషత్ నిధులతో పూర్తిచేసి షాపింగ్ కాంప్లెక్స్‌లు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బగాది శేషగిరి, లవకుమార్, కామేసు, దమయంతి, సుందరమ్మ, బుజ్జి, సూర్యనారాయణరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ప్రీతీష్, షణ్ముఖరావు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

నందిగాం, జూలై 4(ఆంధ్రజ్యోతి): కవిటి అగ్రహారం, మర్లపాడు గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం ప్రారంభించారు. రూ.74లక్షల అంచనా వ్యయతో కవిటి అగ్రహారంలో నిర్మించిన సీసీ రోడ్లు, కాజ్‌వేను, మర్లపాడులో రూ.29 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పి.సోమేశ్వరరావు, పి.సంతోష్‌కుమార్, కుమార్ పట్నాయక్, శ్రీకాంత్‌వర్మ, రాజారావు, రామకృష్ణ, నాయకులు అజయ్‌కుమార్, చంద్రశేఖర్, బాలకృష్ణ, శివకృష్ణ, బారికి, నర్సింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను గుర్తించండి

కోటబొమ్మాళి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): టెక్కలి నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో టెక్కలి సబ్ కలెక్టర్ ఎస్.కృష్ణమూర్తితో కలిసి నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు నివేదకలు తయారు చేయాలని సూచించారు. ఆక్రమణదారుల చెరలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అప్పలరాజు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదరావు, ఆర్‌ఐ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్‌ను పరిశీలించిన అధికారులు


అక్రమ లేఅవుట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సంతబొమ్మాళి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇజ్జువరం పంచాయితీలో నౌపడ రైల్వే గేట్ సమీపంలో టెక్కలి-నౌపడ మెయిన్‌రోడ్డులో సర్వే నెంబర్లు 355-1ఈ, 355-1ఎఫ్‌లో వేసిన అక్రమ లేఅవుట్‌ను సుడా అధికారులు శుక్రవారం పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే మనవుడినంటూ అనుమతులు లేకుండా అక్రమ లే అవుట్ వేయ డమే కాకుండా వంశధార పిల్ల కాలువ, కల్వర్టును కప్పేయడంపై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో 'వంశధార కాలువ కబ్జా' అనే శీర్షికతో ప్రచురించిన కథనంపై సుడా అధికారులు స్పందించారు. సుడా ప్లానింగ్ అధికారి వెంకటేష్ అక్రమ లేఅవుట్‌ను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి ఉమాపతి నుంచి వివరాలు సేకరించారు. అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్ ను సోమవారంలోగా తొలగిస్తామని సంబంధిత యాజమాని తెలిపారని ప్లానింగ్ అధికారి వెంకటేష్ తెలిపారు. గడువులోగా తొలగించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

కోటబొమ్మాళిలో...

కోటబొమ్మాళి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమించుకున్నారని... వారి నుంచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి పలువురు ఫిర్యాదులు చేయడంతో అక్కడి అధికారుల ఆదేశాల మేరకు టెక్కలి ఆర్‌డీవో ఎస్.కృష్ణమూర్తి స్పందించారు. తహసీల్దార్ అప్పలరాజుతో కలిసి కోటబొమ్మాళి పెద్దచెరువు, కొత్తపేట కొండదరి ఇందిరమ్మ కాలనీలను పరిశీలించారు. కొండపైన గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన లబ్ధిదారులు ఎంతవరకు ఇళ్ల నిర్మాణం చేపట్టారనే విషయమై ఆరా తీశారు. ఈ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలం ఎంత మేరకు ఉంది అన్న నివేదికను తనకు ఇవ్వాలని ఆర్‌డీవో రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాదరావు, ఆర్‌ఐ పవిత్ర తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి


పలాసలో ధర్నా చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

పలాస, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ ఉద్యోగులు శుక్రవారం స్థానిక డిపో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణం చెల్లించాలన్నారు. 2019 సర్క్యులర్ అమలు చేయాలని, డబుల్ డ్యూటీ చేసే సిబ్బందికి డీఏ పెంచాలన్నారు. కాలం చెల్లిన బస్సులను రద్దు చేసి కొత్తవి వేయాలని కోరారు. విద్యుత్ బస్సులను ఆర్టీసీ సంస్థ సొంతంగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జగ్గారావు, చాందిని, సంతోష్, కిరణ్ కుమార్, ఎల్‌ఎం.రావు, లక్ష్మి పాల్గొన్నారు.


టెక్కలిలో..

టెక్కలి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులు, పీఆర్‌సీ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించాలని శుక్రవారం టెక్కలిలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ప్రభుత్వమే ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితో నడిపించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రీజనల్ సంయుక్త కార్యదర్శి బడే మురళి, మోహనరావు, శ్రీను, మూర్తి, పాపారావులు ఉన్నారు.

మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నరసన్నపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఇరుపార్టీల వారూ మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోని పరిష్కరించుకునేలా న్యాయవాదులు చొరవ చూపాలని జూనియర్ సివిల్ న్యాయాధికారి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎస్.వాణి సూచించారు. శుక్రవారం బార్ కౌన్సిల్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జూలై నుంచి 90 రోజుల పాటు మధ్యవర్తిత్వం ద్వారా సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్‌కే నాయుడు, జీవీజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించండి


సిబ్బందితో మాట్లాడుతున్న పీవో

కొత్తూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చూడాలని సీతంపేట ఐటీడీఏ పీవో సి.యశ్వంతకుమార్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం కొత్తూరు మండలం లబ్బ, గొట్టిపల్లి ఆశ్రమ పాఠశాలలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. వసతి గృహం గదులు రిపేరు పనులు వేగవంతం చేయాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. పీవోతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన అవసరం

నరసన్నపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో అంటువ్యాధులు, జ్వరాల బారిన పడకుండా పారిశుధ్యంపై ఇంటింటా అవగాహన కల్పించాలని డీపీవో భారతిసౌజన్య అన్నారు. శుక్రవారం దేవాది, మాకివలస గ్రామాల్లో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. ఇళ్ల పరిసరాల్లో వర్షపునీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడీవో కె.వెంకటేశ్ ప్రసాద్, డిప్యూటీ ఎమ్పీడీవో రేణుక, టీడీపీ మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, యాళ్ల వేణుగోపాలరావు పాల్గొన్నారు.

సమష్టిగా పీ-4 లక్ష్య సాధనకు కృషి

(ఐదో పేజీ తరువాయి)

నియమించాం. పీ-4 కార్యక్రమం కేవలం దాతృత్వ కార్యక్రమం కాదు. గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి, స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాలి. ప్రతీ ఒక్కరూ చొరవ తీసుకుని ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్య సాధనకు సమష్టిగా కృషి చేయాలని జిల్లాప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను మా దృష్టికి తీసుకురండి

పలాసరూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై క్షేత్ర స్థాయిలో సమస్యలు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో జి.వెంకటేష్, కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకటఅప్పారావు రైతులకు తెలిపారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రాత్రి వజ్రపుకొత్తూరు మండలం చీపురుపల్లి, అనకాపల్లి, మందస మండలం గంగువాడ, భేతాళపురం, బిడిమి గ్రామాల నాయకులు, రైతులతో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని రైతులకు, నాయకులకు హామీనిచ్చారు. సమావేశంలో మందస, వజ్రపుకొత్తూరు తహశీల్దారులు ఎం.శ్రీకాంత్, సీతారామమూర్తి, సీఐ తిరుపతిరావు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుల్లో చెత్త ఉండకూడదు

మెళియాపుట్టి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): డంపింగ్ యార్డుల్లో చెత్త నిల్వలు ఉంటే వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని జడ్పీ సీఈవో శ్రీధర్‌రాజా ఆదేశించారు. పెద్దపెద్మాపురం, చాపరలో గతంలో వేసిన డంపింగ్ యార్డులను శుక్రవారం ఆయన పరిశీలించారు. తాగు నీటి బావుల్లో క్లోరినేషన్ చేసుకోవాలని తెలిపారు. కాలువల్లో పూడిక తీయాలని ఆదేశించారు. అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎంపీడీవో ప్రసాద్‌పండా, మాలతి, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

పాతపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలని జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల ఎంపీడీవోలతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల వారు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. అనంతరం కాగువాడలో డంపింగ్ యార్డును సీఈవో పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

ఎల్.ఎన్.పేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చెత్త కుప్పలు లేకుండా చూస్తే అంటువ్యాధులు ప్రబలకుండా చూడవచ్చని జడీ సీఈవో శ్రీధర్‌రాజా అన్నారు. మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సేకరిస్తున్న చెత్తను సంపద తయారీ కేంద్రాల్లో వేయకుండా శివారుల్లో కుప్పలు వేస్తున్నందున అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాలనలో ఆదర్శంగా ఉండాలి

పలాసరూరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల స్వపరిపాలనలో మహిళా సర్పంచ్‌లు ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో ఎన్.వసంత్ కుమార్ అన్నారు. పలాస మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ పాలనను అందించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమలో డీఆర్‌పీలు జ్యోతి, శ్రీనివాస్, కామరాజు, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో సదుపాయాలు కల్పించండి

టెక్కలి, జూలై 4(ఆంధ్రజ్యోతి): నౌపడ రైల్వేస్టేషన్‌లో వివిధ రైళ్ల నిలుపుదల చేయాలని, బోగీలను సూచించే డిజిటల్ బోర్డులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అడ్వైజరీ బోర్డు సభ్యులు కోరారు. శుక్రవారం రైల్వేస్టేషన్‌లో చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ వినేష్‌తో సమావేశమయ్యారు. ప్రయాణికులకు అవసరమైన సముదాయాలు, అమృత్‌భారత్‌లో భాగంగా రూ.22 కోట్లతో జరుగుతున్న పనులు పరిశీలించారు. ఈ సమావేశంలో బూరె నరేంద్రచక్రవర్తి, నడుపూరు లక్ష్మీనారాయణ, గూన మీనాకుమార్, శ్రీను, జగన్నాథం, సూపరింటెండెంట్ ఆనంద్ చరణ్ సాహు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

తెలుపు రేషన్ కార్డుదారులకు కుళాయిలు

పలాస, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తెలుపు రేషన్ కార్డు ఉన్న వారికి రూ.1200కు కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయ అడ్మిన్లు, మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో సిందూర జలసిరి కార్యక్రమం అమలులో ఉందని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వడానికి పురపాలక సంఘం సిద్ధంగా ఉందన్నారు. తెలుపు రేషన్ కార్డులు ఉన్న వారిని గుర్తించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

ఏఎంసీ సెక్రటరీగా ఆసిన్

హిరమండలం, జూలై 4(ఆంధ్రజ్యోతి): హిరమండలం వ్యవసాయి మార్కెట్ కమిటీ సెక్రటరీగా ఎస్‌కే ఆసిన్ విశాఖపట్టణం నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన కార్యదర్శి ఎమ్.కాశేశ్వరరావు బదిలీపై బొబ్బిలి ఏఎంసీకి వెళ్లారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గంగువాడ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ జి.శంకరరావు శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా ఆరోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గంగువాడ, తెంబూరు, వెంకటాపురం, బడ్డుమర్రి, లాబర, సింగుపురం, పెద్దలక్ష్మీపురం, పెద్దలోగిడి, పెద్ద సరియాపల్లి, పెద్దమల్లిపురం, కొయ్యకొండ, బొమ్మిక, శిష్టుజగన్నాథపురం, గిట్టంగి, కోనంగి, పేడూరు, దేవుదల, కొంచాడపేట, గొందిలోవ, సన్యాసిరావుపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాల అప్‌గ్రేడ్

వజ్రపుకొత్తూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ శుక్రవారం విశాఖపట్నం ఆర్జేడీ బి.విజయభాస్కర్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ గ్రామంలోని విద్యార్థులు ఉన్నత చదువులకు పడిన ఇబ్బందులపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అప్‌గ్రేడ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బస్సు సర్వీసు పొడిగింపు

నందిగాం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): టెక్కలి ఆర్టీసీ డిపో నుంచి నందిగాం మండలం వల్లభరాయుడుపాడుకు నడుస్తున్న ఆర్టీసీ సర్వీసును మరో మూడు గ్రామాలకు పొడిగించారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచనల మేరకు శుక్రవారం మణిగాం, పాలూరు, మొజ్జువాడ గ్రామాలను కలుపుతూ వల్లభరాయుడుపాడుకు ఈ సర్వీసును ప్రారంభించారు. బస్సు సర్వీసును పొడిగించడంపై ఆ గ్రామాల ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

శివారుకు సాగునీరు

సంతబొమ్మాళి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వంశధార కాలువ ద్వారా శివారు భూములకు సాగునీరు అంది స్తామని మేఘవరం వంశధార సాగునీటి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బుడ్డెపు డిల్లేశ్వరరావు, మేరుగు నూకయ్య అన్నారు. శుక్రవారం రాజపురం కాలువలో పూడిక పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూరాడ ధనరాజ్ పాల్గొన్నారు.

కొబ్బరికి బీమా కల్పించండి

వజ్రపుకొత్తూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కొబ్బరి పంటకు బీమా సదుపాయం అందించేందుకు చర్యలు తీసు కోవాలని ఉద్యానవన శాఖాధికారులను రైతులు డిమాండ్ చేశారు. జాతీయ కొబ్బరి అభివృద్ధి సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు, అధికారులు శుక్రవారం రెయ్యిపాడు, పల్లివూరు, అమలపాడులో కొబ్బరి పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట పరిస్థితి, మార్కెట్ తదితర అంశాలను తెలుసుకున్నారు. బీమాకు సంబంధించి రైతుల డిమాండ్‌ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరవింద్, s విజయకుమార్, సునీత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నందిగాం, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ నాయకులు ఎంఈవో-1 జి.నర్సింహులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు, మండల శాఖ ప్రతినిధులు కె.కుమారస్వామి, సురేష్‌కుమార్, వై.గణపతి ఎంఈవోను కలిశారు.

సీఎంఆర్ఎఫ్‌తో భరోసా

ఆమదాలవలస, జూలై 4(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఆర్థికసాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నారని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సరుబుజ్జిలి గ్రామానికి చెందిన గడ్డవలస వినోద్‌కుమార్‌కి మంజూరైన రూ.1.28 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందించారు. గత వైసీపీ ప్రభుత్వం అనారోగ్య బాధితులకు సాయం అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. టీడీపీ నాయకులు కూన సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డు ఆర్మీ ఉద్యోగికి ఘన స్వాగతం



సోమేశ్వరరావుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

కంచిలి, జూలై 4(ఆంధ్రజ్యోతి): సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామానికి చెందిన రిటైర్డు ఆర్మీ ఉద్యోగి పొట్టి సోమేశ్వరరావుకు కంచిలి రైల్వే స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులు, నేతాజీ యువజన సంఘ ప్రతినిధులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. 30 ఏళ్లపాటు దేశ సేవలో ఉండి.. కిందిస్థాయి నుంచి కెప్టెన్‌గా ఎదిగిన తీరును అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డు ఆర్మీ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు పైల మన్మధరావు, కృష్ణారావు, పాపారావు, ప్రసాద్, అప్పలస్వామి, ఈశ్వర్, పీతాంబర్, చిరంజీవి, లోకయ్య, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రపంచ జూనోసిస్ డే

పాత శ్రీకాకుళం, జూలై 4(ఆంధ్రజ్యోతి): పశువుల నుంచి మనుషులకు సోకే వ్యాధులపై అవగాహన కల్పించేందుకు జూనోసిస్ డే సందర్భంగా ఈ నెల 6న జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి జె.రాజగోపాల్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాకుళం వెటర్నరీ పోలీక్లినిక్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. రేబిస్, బ్రూసెల్లోసిస్, క్షయ, దొమ్మ వంటి జూనోటిక్ వ్యాధులపై వివరంగా తెలియజేస్తామన్నారు. జిల్లాలోని అన్ని వెటర్నరీ హాస్పిటల్స్, డిస్పెన్సరీలలో పెంపుడు జంతువులకు, వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేస్తామని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని పెంపుడు జంతువులు యజమానులు వినియోగించుకోవాలని కోరారు.

కువైట్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): కువైట్ దేశంలో నిర్మాణ రంగంలో ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరామిక్ ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్, సీలింగ్, పెయింటింగ్ పనుల కోసం ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగి, మూడు నుంచి ఐదేళ్ల అనుభవంతో పాటు హిందీ, ఇంగ్లీషు మాట్లాడగలిగే 25 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు గల పురుషులు అర్హులన్నారు. సూపర్‌వైజర్ ఉద్యోగానికి ఎంపికైనవారికి నెలకు రూ.70000, వర్కర్ ఉద్యోగానికి రూ.56,000 వేతనంతో పాటు ఉచిత వసతి, వైద్య సదుపాయం, రవాణా సౌకర్యం, వీసా ప్రాసెసింగ్‌తో పాటు స్వదేశానికి ఒకసారి వచ్చి పోవడానికి టిక్కెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, పాస్‌పోర్టు, పని అనుభవం, విద్యార్హత ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాను స్కిల్ ఇంటర్నేషనల్ ఎల్‌డిరేటాఫ్ ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్‌కు ఈ నెల 12వ తేదీ లోగా పంపాలన్నారు. వివరాలకు 988853335, 8712655686, 8790118349, 8790117279 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

నేడు జాతీయ లోక్‌అదాలత్



మాట్లాడుతున్న సంస్థ కార్యదర్శి హరిబాబు

శ్రీకాకుళం లీగల్, జూలై 4(ఆంధ్రజ్యోతి): జిల్లాకోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక న్యాయ సేవాసదన్‌లో పారాలీగల్ వలంటీర్లు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్యానల్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. పలువురు పారాలీగల్ వలంటీర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతుగా బ్యాంకు ఉద్యోగులు

శ్రీకాకుళం లీగల్, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న వామపక్ష కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిన సందర్భంగా బ్యాంకు ఉద్యోగ సంఘాలు శుక్రవారం సదస్సు నిర్వహించాయి. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. ఈ సదస్సులో బ్యాంకు ఉద్యోగ సంఘ నాయకులు మండా శ్రీనివాస్, వెంకటరమణ, బీవీఎస్ రావు, సీఐటీయూ నాయకులు తేజేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి కూలిన భారీ వృక్షం



పొందూరు, జూలై 4(ఆంధ్రజ్యోతి): చిలకపాలెం-పొందూరు రహదారిలో భగవాన్‌దాస్‌పేట సమీపంలో గురువారం అర్ధరాత్రి దశాబ్దాల నాటి భారీ వృక్షం నేల కూలింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూకటివేళ్లతో సహా వృక్షం కూలి రోడ్డుకు అడ్డంగా పడింది. ఆ సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. సమాచారాన్ని అందుకున్న ఎస్ఐ వి.సత్యనారాయణ సిబ్బందితో చేరుకుని ఆ వృక్షాన్ని తొలగించారు. కాగా ఈ రహదారిలో ఇటువంటి భారీ వృక్షాలు చాలా ఉన్నాయని, ప్రమాదకరంగా ఉన్నవాటిని తొలగించేలా ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.

అనుమతులు తప్పనిసరి

శ్రీకాకుళం క్రైం, జూలై 4(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం టౌన్ సబ్ డివిజన్ పరిధిలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు చేపట్టాలంటే సంబంధిత పోలీసు వారి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని డీఎస్పీ సీహెచ్ వివేకానంద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వారం రోజుల ముందుగానే తమ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో అనుమతులు తీసుకోవాలన్నారు. అదే విధంగా వాటికి దరఖాస్తు చేసుకొనే వారు.. తమ నిరసన కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయాలన్నారు.

ట్రిపుల్‌ఐటీలో స్వచ్ఛాంధ్ర

ఎచ్చెర్ల, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుధ్య, మొక్కలు నాటి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.ముకుందరావు, పీవోలు సింహాచలం, అసిరినాయుడు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం

- జిల్లా వ్యాప్తంగా మన్యంవీరుడు సీతారామరాజు జయంతి వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: గాంధీ మందిరంలో నివాళులర్పిస్తున్న దృశ్యం



అరసవల్లి: నీలమ్మ కాలనీలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, తదితరులు..

స్వాతంత్ర్య ఉద్యమంలో మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పులువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం అల్లూరి జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్కూల్స్, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో యువకుడిగా అల్లూరి పోరాట స్ఫూర్తిని వివరించారు.

- ఆంధ్రజ్యోతి బృందం



నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లత, తదితరులు..



ఎచ్చెర్ల: ధర్మవరంలో అల్లూరి చిత్రపటం వద్ద..



కంచిలి: బూరగాంలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



నందిగాం: పెద్దతామరాపల్లి పాఠశాలలో..



ఎల్ఎన్ పేట: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో..



రణస్థలం: నారువ గ్రామంలో అల్లూరి విగ్రహం వద్ద..

మొక్కలు నాటి సంరక్షించాలి

శ్రీకాకుళం కలెక్టరేట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటాలి వాటిని సంరక్షించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులపై ఆయన డ్వామా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్ అండ్ బీ, పంచాయతీ రహదారుల వెంట మొక్కలు నాటి వాటి సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. చేపల వేట విరామ సమయంలో మత్స్యకారులకు జాబ్ కార్డుల జారీపై ఆరా తీశారు. చెరువు పనులు, చెత్త కుండీలను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అనంతరం పీడీ బి.సుధాకర్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎవరికి కేటాయించిన పనులను వారు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీడీలు పి.రాధ, శైలజ, శ్రీనివాసరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు, ఫీల్డ్ ఆఫీసర్లు, డ్వామా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజికశాస్త్ర కోర్సుల బలోపేతానికి ప్రాధాన్యం

ఎచ్చెర్ల, జూలై 4(ఆంధ్రజ్యోతి): సామాజిక శాస్త్ర కోర్సుల బలోపేతానికి ప్రాధాన్యం ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో శుక్రవారం నిర్వహించిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) సంయుక్త సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంజనీరింగ్, తదితర కోర్సుల్లో క్వాంటమ్ సంబంధిత కోర్సులు ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు. నైతిక విలువలు, భారతీయ వైజ్ఞానిక విధానం, స్వయం మూక్స్ వంటివి యూజీ, పీజీ స్థాయిలో ఒక సబ్జెక్ట్‌గా అమలుచేస్తూ, వాటికి క్రెడిట్స్ ఇస్తామన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ పి.సుజాత, వర్సిటీ ప్రిన్సిపాల్స్ ఎస్.ఉదయభాస్కర్, ఎం.అనూరాధ, సీహెచ్ రాజశేఖర్, అకడమిక్ అఫైర్స్ డీన్ కె.స్వప్నవాహిని, బీవోఎస్ చైర్మన్లు జె.రవి, పి.అర్జున్, సీహెచ్ మంజులత, యోహానబాబు, పి.జగదీశ్వరరావు, జి.గిరిజా శంకర్, టి.కామరాజు, పి.చిరంజీవులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

ఆమదాలవలస, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఎనరోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు సీఆర్ఎంటీ దుప్పలపూడి శ్రీనివాసరావు, పీటీఐలు బొడ్డేపల్లి పాపినాయుడు, బొడ్డేపల్లి వరహాలనాయుడు తెలిపారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధిలోని ఏడో వార్డు సచింతాడలోని అంగన్వాడీ ఒకటి, రెండు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఐదేళ్లు వయసు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. ప్రస్తుత విద్యా సంవత్సరం సందర్భంగా చింతాడలోని మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఇప్పటికే 12 మంది చిన్నారులను చేర్పించామని, అక్కడి అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు జి.భారతి, డి.రాజులమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

అరసవల్లి, జూలై 4(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక విశాఖ-ఎ కాలనీలో గల పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి గార, శ్రీకాకుళం ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి విజన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. అన్ని శాఖల ఉద్యోగులు మార్గదర్శకాలకు అనుగణంగా సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో అరవల రవీంద్ర, ఆర్డీవో సాయిప్రత్యూష, తహసీల్దార్, ఎంపీడీవో, నగర కార్పొరేషన్ అధికారులు, విజన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తాం

శ్రీకాకుళం స్పోర్ట్స్, జూలై 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏటా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తామని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, స్పాన్సర్ జీఎన్‌వీ వూన్న కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక శాంతినగర్ కాలనీలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 12, 13 తేదీల్లో అండర్-11, 13, 15, 17, 19 మెన్, ఉమెన్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి మెట్ట ఆశోక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఉపకరిస్తాయన్నారు. రౌతు సైలానీ, జి.భీమారావు, ఎం.వేణు పోటీల నిర్వహనకు సహరిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా వంగవీటి రంగా జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

లావేరు, జూలై 4(ఆంధ్రజ్యోతి): కార్మిక, కర్షకుల ఆశాజ్యోతి దివంగత వంగవీటి మోహన్ రంగా జయంతి శుక్రవారం లావేరులో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర తెలగ కుల సంఘ నాయకులు పల్లంట్ల వెంకట రామారావు మాట్లాడుతూ.. వంగవీటిని తెలగ కులాస్థులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన త్యాగాలు, సేవలు, నాయకత్వ లక్షణాలను స్మరించుకున్నారు. సుభద్రాపురం జంక్షన్ నుంచి లావేరు వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం లావేరులోని వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులరించి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ తోటయ్యదొర, తెలగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

శ్రీకాకుళం క్రైం, జూలై 4(ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కేవీ రమణ, డీఎస్పీ శేషాద్రి, సీఐలు దేవుళ్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

ఎవరిదీ వాహనం?



నాలుగు రోజులుగా రోడ్డు పక్కన ఉన్న ద్విచక్రవాహనం

పొందూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): క్రిష్టాపురం గ్రామ సమీపంలో రహదారి పక్కన నాలుగు రోజులుగా నిలిపి ఉన ద్విచక్ర వాహనంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ వాహనం (ఏపీ 16జే 5578) కోసం ఎవరూ రాకపోవడంతో అనుమానాలు రేకెత్తుతున్నాయి. కావాలనే విడిచి పెట్టారా?, విడిచిపెట్టి మర్చి పోయారా?, లేక దీని వెనుక ఏమైనా కుట్ర దాగి ఉందా? అని చర్చించుకుంటున్నారు. పోలీసులు కూడా దృష్టి సారించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. విజయవాడ రిజిస్ట్రేషన్ కలిగిన ఈ వాహనం ఇక్కడ ఎందుకు ఉందోనని గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, జూలై 4(ఆంధ్ర జ్యోతి): ఎచ్చెర్ల నియోజకవర్గం అభివృద్ధిలో అధికా రులంతా భాగస్వా మ్యం కావాల ని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం అభివృద్ధి కార్యచరణ పై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రసాయనికి పరిశ్రమల్లో 50 శాతం స్థానిక యువతకు ఉపాధికల్పిస్తే అభివృద్ధి వేగవంతం అవతుందన్నారు. పైడిభీమవరంలో ఉన్న కొన్ని పరిశ్రమలు పన్నులు చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో ముప్పిడి సురేష్, చౌదరి బాజ్జి, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, డీజీఎం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 చేపట్టిన విడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి

శ్రీకాకుళం క్రైం, జూలై 4(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తుల వివరాలు ఇవ్వాలని శ్రీకాకుళం టూటౌన్ సీఐ ఈశ్వరరావు కోరారు. శుక్రవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో నగరంలోని చౌదరి సత్యనారాయణ కాలనీలో ఎస్ఐ సంతోష్‌తో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆధార్ కార్డులను పరిశీలించారు. అలాగే ఇంటి బయట పార్కింగ్ చేసిన వాహనాల పత్రాలను సరి చూశారు. గంజాయి, సారా విక్రయాలపై ఆరా తీశారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, గుర్తు తెలియని వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇవ్వవద్దన్నారు.

- పొందూరు, జూలై 4(ఆంధ్రజ్యోతి): కార్డన్‌సెర్చ్ నిర్వహించడం ద్వారా సంఘవిద్రోహ కార్యక్రమాలకు, సంఘ విద్రోహులకు చెక్ పెట్టవచ్చని ఎస్ఐ వి.సత్యనారాయణ అన్నారు. పొందూరులోని గాంధీనగర్ వీధిలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనుమానాస్పద గృహాలను, దుకాణాలలో సోదాలు నిర్వహిస్తామ న్నారు. కార్డన్‌సెర్చ్‌లో భాగంగా ఒక ఆటోను సీజ్ చేసారు.
- రణస్థలం, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో శుక్రవారం ఉదయం జేఆర్ పురం సీఐ ఎం.అవతారం ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కార్డన్ సెర్చ్ చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్‌కార్డు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జేఆర్‌పురం ఎస్ఐ ఎస్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల బృందం పరిశీలన

బూర్జ, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఈవోపీఆర్‌డి పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో కొరగాం సచివాలయం, తమ్మినాయుడుపేట, కటకమయ్యపేట, బోరగవలస గ్రామాలను స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రత్యేక బృందం శుక్రవారం పరిశీలించారు. టాయిలెట్స్, ఇంటింటికి టాయిలెట్స్ వినియోగంపై అవగాహన కల్పించారు.


ఎల్.ఎన్.పేట: బలరాముని అవతారంలో జగన్నాథ స్వామి


జలుమూరు (సారవకోట): బలరామునిగా..


సోంపేట: కృష్ణావతారంలో జగన్నాథస్వామి..


టెక్కలి: కృష్ణావతారంలో..

బలరాముడిగా జగన్నాథుడు

జగన్నాథ రథోత్సవాలలో భాగంగా స్వామి వారు శుక్రవారం బలరామునిగా, శ్రీకృష్ణునిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం


ఇచ్ఛాపురం: శేష పాన్పుపై దర్శనమిస్తున్న జగన్నాథుడు

సేవ లేదు.. వ్యాపారమే!

(ఐదో పేజీ తరువాయి)

బ్యాంకుగా ఉన్న డీసీసీబీ రైతు సేవలకు దూరమైంది. సాధారణ వాణిజ్య బ్యాంకులా మారిపోయింది. శ్రీకాకుళం, విజయనగరం ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడే శ్రీకాకుళం కేంద్రంగా డీసీసీబీ సేవలు అందించేవారు. విజయనగరం ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన తరువాత సహకార సేవలు ఆ జిల్లాకు ఎక్కువ బదలాయించారు. 2022లో పార్వతీపురం మన్యం జిల్లాలోకి పాలకొండ, విజయనగరం జిల్లాలోకి రాజాం నియోజకవర్గం వెళ్లినా.. డీసీసీబీ పరంగా మాత్రం ఇప్పటికీ మన జిల్లాగానే కొనసాగుతోంది. కంప్యూటరీకరణ తోపాటు వసతులు పరంగా మెరుగుపడినా రైతులపరంగా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదన్న విమర్శలున్నాయి. డీసీసీబీ ఆధ్వర్యంలో పీఏసీఎస్‌ల పరిధిలో 25 బ్రాంచ్‌లు కొనసాగుతున్నాయి. మరో 11 శాఖలను తెరిచేందుకు కసరత్తు జరుగుతోంది.

● చివరిసారిగా సహకార సంఘాలకు 2013లో ఎన్నికలు నిర్వహించారు. అప్పట్లో ఎన్నికైన పాలకవర్గాల గడువు 2018తో ముగిసింది. కానీ ఎన్నికలు జరగలేదు. ఇంతలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సహకార సంఘాల ఎన్నికల జోలికి వెళ్లకుండా త్రిసభ్య కమిటీలను నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా సంఘాల్లో త్రిసభ్య కమిటీలను రద్దు చేసింది. సహకారశాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించింది. ప్రస్తుతం పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌చార్జీలుగా సహకారశాఖతో పాటు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. వీరిస్థానంలో త్వరలో త్రిసభ్య కమిటీలను నియమించనుంది. కమిటీల నియామకం తర్వాత అయినా సహకార సంఘాల సేవలు సక్రమంగా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. రాయితీలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఫసల్ బీమా యోజనను వినియోగించుకోండి

● మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను, కరువు, అకాల వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. జిల్లాలో వరి, మొక్కజొన్న పంటలకు బీమా సౌకర్యం కల్పించామన్నారు. రైతులు తక్కువ ప్రీమియం చెల్లించి అధిక బీమా రక్షణ పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్‌రావు, మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సేవలు మరువలేనివి..

స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశానికి చేసిన సేవలు మరువలేనవని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం అల్లూరి జయంతి సందర్భంగా తన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వీడిన జంట హత్యల మిస్టరీ

(ఐదో పేజీ తరువాయి)

బెదిరించడం ప్రారంభించింది. తనకు నగదు, ఆభరణాలు ఇవ్వాలని, లేదంటే వివాహేతర సంబంధంతో పాటు హత్య వివరాలు అందరికి చెబుతానని బెదిరించింది. దీంతో ఆమెను కూడా అడ్డుతొలగించుకోవాలని రామారావు భావించాడు. జూన్ 11న డబ్బులు ఇస్తానని నమ్మబలికి పితాళి గ్రామ సమీపంలో జీడితోటల్లోకి తీసుకువెళ్లాడు. ఆమె చున్నీతోనే మెడకు ఉరివేసి హతమార్చాడు. అనంతరం ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలతో వెళ్లిపోయాడు.

నిందితుడిని పట్టించిన మోటారు వాహనం..

రాజేశ్వరిని హతమార్చిన రోజున రామారావు తన మోటారు వాహనంపై రాజేశ్వరిని హరిపురం వద్ద ఎక్కించుకొని పితాళి గ్రామం వైపు వెళ్లాడు. అనంతరం అక్కడ ఆమెను హతమార్చి పరారీ అయ్యాడు. రెండు హత్యలు జరిగిన నుంచి మందస, బారువ పోలీసులు రామారావుపైనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించారు. చివరిగా రామారావు బైక్‌పై వెళ్తున్న సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యాలు గుర్తించారు. రామారావే హంతకుడని నిర్ధారణకు వచ్చారు. ఆయన కోసం వెతుకుతున్న క్రమంలో రామారావు గురువారం వీఆర్వో సమక్షంలో లొంగిపోయి తానే ఈశ్వరరావు, రాజేశ్వరిని హతమార్చినట్లు తెలిపాడు. నిందితుడి వద్ద మూడు తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి, రామారావును శుక్రవారం కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు. సమావేశంలో కాశీబుగ్గ రూరల్, సోంపేట సీఐలు ఎం.తిరుపతిరావు, బి.మంగరాజు, మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

సంతోషిమాతకు అన్నాభిషేకం



శ్రీకాకుళం కల్చరల్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పాతశ్రీకాకుళంలో ఉన్న సంతోషిమాత అమ్మవారి జన్మ నక్షత్ర జయంత్యుత్సవాలు అర్చకులు మోదకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. శుక్రవారం సుప్రభాతసేవ, ఆవుపాలతో 108 లీటర్లతో క్షీరాభిషేకం చేశారు. 150 కిలోల బియ్యంతో అన్నాభిషేకం నిర్వహించారు. సూర్య నమస్కారాలతో లక్ష్మీనారాయణ స్వామి తులసీదళార్చన పూజలు మహాలింగార్చన సహిత మహన్యాస పూర్వక మహారుద్రబాషేకం పూజలు చేశారు. 11 మంది వేదపండితులతో మండపారాధన పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహణ అధికారిణి మునగవలస సుకన్య పర్యవేక్షణలో అవసరమైన ఏర్పాట్లు చేశారు.


అమ్మవారికి అన్నాభిషేకం
అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

టైరు పేలి.. అదుపు తప్పి

(ఐదో పేజీ తరువాయి)

ఆర్తనాదాలు విని.. స్థానికులు ఆ ఆటోను పైకి లేపారు. ఈ ఘటనలో నరసన్నపేట ఇందిరానగర్‌కు చెందిన ఆరో తరగతి విద్యార్థి కె.శ్యామ్‌చరణ్, పిరువాడకు చెందిన కె.కామేశ్వరి, పి.కుసుమ కావ్య, వై.గీతతోపాటు రాళ్లగోదాయివలసకు చెందిన గొల్లంగి గుణశ్రీ, జమ్ము జంక్షన్‌కు చెందిన వి.జాగృతికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందజేశారు. ఆటో కింద భాగంలో చిక్కుకుపోయిన కె.శ్యామ్‌చరణ్‌కు తుంటి ఎముక విరిగిపోయిందని వైద్యులు గుర్తించారు. తలపై కూడా బలమైన గాయాలు కావడంతో ఆ విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. శ్రీకాకుళంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు.


తల్లిదండ్రుల్లో ఆందోళన..

పాఠశాలకు వెళ్లే ఆటో బోల్తా పడిందని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. తమ పిల్లలకు ఏమైందో.. ఏమోనని ఏరియా ఆస్పత్రికి పరుగులు పెట్టారు. పోలీసులు కూడా ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ప్రమాద ఘటనపై ఆరా తీశారు. పరిమితికి మించిన లోడుతో వెళ్లడం, ఆటో ముందు టైరు పేలి ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ దుర్గాప్రసాద్ పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

రెండో షెడ్యూల్‌లో ఎన్సీ 24




నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ చిత్రం (ఎన్సీ-24- వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్‌ను ప్రారంభించినట్లు యూనిట్ తెలిపింది. నెలరోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యతో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. ఈ సందర్భంగా యూనిట్ నాగచైతన్య పోస్టర్‌ను విడుదల చేసింది. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో తాడుతో మాస్ లుక్‌లో నాగచైతన్య ఆకట్టుకున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: రఘుల్ ధరుమాన్

వైరల్ వయ్యారి



గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా పరిచయమవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వంలో వారాహి చలనచిత్రం బేనర్‌పై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న ఈ చిత్రం విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. 'జూనియర్' నుంచి రెండో పాటను యూనిట్ శుక్రవారం విడుదల చేసింది. 'వైరల్ వయ్యారి' అంటూ సాగే ఈ గీతానికి కల్యాణ్ చక్రవర్తి సాహిత్యం అందించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరాలందించడంతో పాటు హరిప్రియతో కలసి ఆలపించారు. దేవి సంగీతంతో పాటు కిరీటి రెడ్డి, శ్రీలీల స్టెప్పులు ఈ పాటకు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కె. కె. సెంథిల్ కుమార్

పల్లెటూరి సరదాలు



మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోసెల ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న గ్రామీణ నేపథ్య వినోదాత్మక చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి సమర్పణలో గోపాల కృష్ణ పరుచూరి, ప్రవీణ పరుచూరి నిర్మిస్తున్నారు. ఈనెల 18న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా ఈ చిత్రంలో చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది.

జెన్కో జోరు.. రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

- మార్కెట్లో కొనకుండానే కరెంటు సరఫరా
- అందుబాటులోకి శ్రీశైలం జలవిద్యుత్
- మొత్తం 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- డిమాండ్‌కు సరిపడా అందడంతో.. బయట కొనుగోలు చేయని డిస్కంలు

అమరావతి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లకు వెళ్లకుండానే.. డిమాండ్‌కు సరిపడా కరెంటును ఏపీ జెన్‌కో ఉత్పత్తి చేస్తోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసింది. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలు అందించిన సమాచారం మేరకు.. శుక్రవారం 199.498 మిలియన్ యూనిట్లను అవి ఉత్పత్తి చేశాయి. దీంతో.. మార్కెట్లో ఒక్క యూనిట్‌ను కూడా కొనుగోలు చేయకుండా డిస్కంలు డిమాండ్‌ను తట్టుకున్నాయి. శుక్రవారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్ విద్యుత్కేంద్రాల్లో 78.015 మిలియన్ యూనిట్లు, జలవిద్యుత్కేంద్రాల్లో 19.869 మిలియన్ యూనిట్లు, జెన్కో సోలార్ కేంద్రాల్లో 1.588 మిలియన్ యూనిట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల 10.938 మిలియన్ యూనిట్లు, ఐపీపీ (సెయిల్, హెచ్ఎన్‌పీసీఎల్) 37.945 మిలియన్ యూనిట్లు, పవన విద్యుత్ 57.946 మిలియన్ యూనిట్లు, ప్రైవేటు సోలార్ 18.383 మిలియన్ యూనిట్లు, అంతర్రాష్ట్ర ఉత్పత్తి 1.206 మిలియన్ యూనిట్లు.. మొత్తం 199.498 మిలియన్ యూనిట్లను విద్యుత్ సంస్థలు అందించాయి. డిమాండ్ కూడా అంతే ఉండడంతో డిస్కంలు మార్కెట్లో కొనుగోలు చేయలేదు. శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతోంది. 720 మెగావాట్లు అందుబాటులోకి వచ్చింది. కృష్ణపట్నం థర్మల్ మూడో యూనిట్ నుంచి 750 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయింది. వీటితో కలిపే 199.498 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకోవైపు.. థర్మల్ విద్యుదుత్పత్తి బాగానే ఉన్నందున ప్లాంట్లలో బొగ్గు నిల్వలను ఇంకా పెంచాలని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. వీటీపీఎస్‌లో రోజుకు 41,500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా.. 13 రోజులకు సరిపడా 5,48,586 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఆర్‌టీపీపీలో రోజుకు 28,500 టన్నులు అవసరం కాగా.. రెండున్నర రోజులకు సరిపడా 74,549 టన్నుల నిల్వలే ఉన్నాయి. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌లో రోజుకు 29,000 టన్నుల బొగ్గు అవసరం కాగా.. భారీగా 2,30,020 టన్నుల నిల్వలు ఉన్నాయి. సెయిల్‌లో రోజుకు 20,000 మెట్రిక్ టన్నుల బొగ్గుకు గాను 4,72,705 టన్నుల నిల్వలు ఉన్నాయి.

బకాయిలతో డిస్కంలు విలవిల..

రూ.7,562.48 కోట్ల బకాయిలు రాష్ట్ర డిస్కంలను భయపెడుతున్నాయి. నెలలోపే విద్యుత్ బకాయిలను తీర్చాలన్న నిబంధనలను దాటిన మొత్తాలు రూ.3,513.34 కోట్లు ఉన్నాయి. ఈ నెలలో చెల్లించాల్సిన బకాయిలు రూ.4,049.14 కోట్లు. ఈ మొత్తాలను తీర్చడానికి నిధుల కోసం డిస్కంలు అన్వేషణ ప్రారంభించాయి. అప్పులు తీర్చడానికి కొత్త అప్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి.

ఇక 'స్మార్ట్' రేషన్ కార్డులు

- ఏటీఎం కార్డుల్లా రూపకల్పన
- క్యూఆర్ కోడ్‌తో వివరాలు ప్రత్యక్షం
- పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు
- నేతల ఫొటోలు లేకుండా ముద్రణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు
- సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు
- వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు



అమరావతి, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కార్డులకు పార్టీ రంగులు పులిమేసి.. వాటిపై ఒకవైపు జగన్ బొమ్మ, మరోవైపు వైఎస్ రాజశేఖరరెడ్డి బొమ్మను ముద్రించి పంపిణీ చేసింది. ఇప్పుడు వాటికి స్వస్తి చెప్పి.. రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి. బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫొటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతో పాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

2 లక్షల కుటుంబాలకు కొత్తగా లబ్ధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. వైసీపీ హయాంలో అర్హతలున్న నవదంపతులు, పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో లక్షల సంఖ్యలో దరఖాస్తులు మూలనపడి ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,09,787 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది.